## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 79 బుధవారం, జూన్ 19, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8




## గంగమ్మ దత్తత తీసుకుంది

### వారణాసి పర్యటనలో ప్రధాని మోదీ

### కిసాన్ సమ్మాన్ నిధి కింద రూ. 20 వేల కోట్లు విడుదల

వారణాసి: గంగా మాత తనను దత్తత తీసుకున్నట్లే కనపడుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వారణాసి లోక్‌సభ నియోజకవర్గం నుంచి వరుసగా మూడోసారి ఎంపీగా ఎన్నికయ్యాక మోదీ తొలిసారిగా మంగళవారం వారణాసిలో పర్యటించారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద 17వ విడత రూ.20,000 కోట్లను 9.26 కోట్ల మంది రైతుల ఖాతాల్లో జమచేశారు. మెహందీగంజ్‌లో పీఎం కిసాన్ సమ్మాన్ సమ్మేళన్‌లో మాట్లాడుతూ 'వారణాసి ప్రజలు మూడోసారి నన్ను ఎంపీగానే కాదు ప్రధానిగానూ

(మిగతా 2వ పేజీలో)



## రాష్ట్రంలో 'నీట్' మంటలు

### పేపర్ లీకేజీపై హైదరాబాద్‌లో 'స్టూడెంట్ మార్చ్'

### 'నీట్' రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్



## 21న తెలంగాణ కేబినెట్ భేటీ!

### రుణమాఫీ నిధుల సమీకరణ ప్రధానం..

### రాష్ట్రాల మధ్య అపరిష్కృత అంశాలపై కీలక నిర్ణయం..

హైదరాబాద్ : ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం తెలంగాణ మంత్రిమండలి భారీ అజెండాతో సమావేశం కాబోతోంది. ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాల సమాచారం మేరకు ఈ నెల 21న ఉదయం 11 గంటలకు సచివాలయం వేదికగా కేబినెట్ భేటీ జరగనుంది. పరిపలనకు సంబంధించిన అనేక అంశాలు, సంక్షేమ రంగానికి చెందిన కీలక నిర్ణయాలు, ఉద్యోగులు, ఇరు రాష్ట్రాల మధ్య ఆస్తులు, అప్పుల పంపకాలు తదితర అంశాలు అజెండాలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. అత్యంత ప్రాధాన్యత గల, రాజకీయ సవాళ్ళతో ముడిపెట్టుకుని ఉన్న అంశం రైతు రుణమాఫీ, నిధుల సమీకరణపై సుదీర్ఘంగా చర్చించి కీలక నిర్ణయం తీసుకోనున్నారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో అనుసరించాల్సిన విధానాలు, క్షేత్రస్థాయి పరిస్థితులు, ఇదివరకున్న మార్గదర్శకాలు తదితర అంశాలపై సీఎం రేవంత్ తమ మంత్రివర్గ సహచరుల అభిప్రాయం తీసుకోనున్నారు. అలాగే పదేళ్ల గడువు ముగిసిన నేపథ్యంలో విభజన సమస్యల పరిష్కారం దిశగా మంత్రిమండలి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలున్నాయి. చట్టంలోని 9వ, 10వ షెడ్యూల్ సంస్థల విభజన అడ్డంకులకు పరిష్కార మార్గం చూపనున్నారు. విద్యుత్ ఒప్పందాలు, కాళేశ్వరం అక్రమాలపై చర్చించనున్నారు. ఈ రెండు అంశాలపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జ్యుడీషియల్ కమిషన్ల విచారణ, ఇప్పటికే ఇచ్చిన ప్రాథమిక నివేదిక అంశాలపై కూడా చర్చ జరగనుంది. ప్రభుత్వోద్యోగుల పీఆర్సీ, డీఏ, ఇతర సమస్యలపై కూడా చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. తాజాగా సీఎం ప్రకటించిన నూతన విద్యా విధానంపై కేబినెట్ చర్చించనుంది. మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలపై ఎన్డీఎస్ఏ మధ్యంతర నివేదికపై చర్చించి, మరమ్మతులు, తదుపరి కార్యాచరణలపై నిర్ణయం తీసుకోనున్నట్లుగా సమాచారం.

**రుణమాఫీ నిధుల సమీకరణ ప్రధానం..**

రుణమాఫీకి అవసరమైన నిధుల సమీకరణ, లబ్ధిదారుల ఎంపిక విధానం, రుణమాఫీకి సంబంధించి కటాఫ్ తేదీ నిర్ణయం, మహారాష్ట్ర పర్యటనలో అధ్యయనం చేసిన అంశాలపై విశ్లేషణ తదితర అంశాలపై కేబినెట్ అజెండాలో ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లా పర్యటనల అజెండాపై కూడా మంత్రిమండలిలో చర్చించి తేదీలను ఖరారు చేసే అవకాశం ఉంది. రైతు రుణమాఫీపై కూడా మంత్రిమండలి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. ఇటీవల ఎన్నికల సందర్భంలో ప్రజలకు హామీ ఇచ్చినందున, ఆగస్టు 15వ తేదీ నాటికి రుణమాఫీ చేసి తీరాల్సిందేనని సీఎం, మంత్రులు

(మిగతా 2వ పేజీలో)



## కార్పొరేట్ ఆస్పత్రులపై ఉక్కుపాదం

### ఆరోగ్యశ్రీ వైద్య చికిత్సల ప్యాకేజీని 30 శాతం పెంచాం

### కేసీఆర్ కిట్‌లో భారీ కుంభకోణం జరిగింది

మీడియాతో చిట్‌చాట్‌లో
వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



## కోతలపై ప్రశ్నిస్తే బెదిరింపులు

### ఇదేం ప్రభుత్వమని ఎక్స్‌లో మహిళ ఆగ్రహం

### ఇంటి కొచ్చి మరీ బెదిరించారని అసహనం

### సిబ్బంది తీరుపై మళ్లీ బాధితురాలి ట్వీట్

### మద్దతుగా నిలిచిన మహిళా జర్నలిస్టు రేవతి

### పోలీసుల జోక్యంపై మండిపడుతూ పోస్టు

### విద్యుత్తుశాఖ తీరుపై కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్ : ప్రస్తుత సాంకేతిక యుగంలో తమకు ఎదురైన ఇబ్బందులు, చేదు అనుభవాలను ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వెల్లడించడం సర్వసాధారణం. ఒక మహిళ కరెంటు కోతలతో తనకు కలిగిన ఇబ్బందిని ఎక్స్ వేదికగా చెప్పడాన్ని విద్యుత్తు సిబ్బంది జీర్ణించుకోలేకపోయారు. ఆమె అడ్రస్ కనిపెట్టి ఇంటికి వెళ్లి మరీ బెదిరించారు. 'ట్వీట్ తొలగిస్తారా? లేదా? తొలగించేదాకా ఇక్కడి నుంచి కదిలేదిలేదు.. పైనుంచి మాకు ఒత్తిడి ఉన్నది' అని

(మిగతా 2వ పేజీలో)

## సచివాలయానికి వచ్చిన డిప్యూటీ సీఎం పవన్‌కు ఎదురెళ్లి స్వాగతం పలికిన సీఎం చంద్రబాబు

పదవీ బాధ్యతలు చేపట్టనున్న డిప్యూటీ సీఎం పవన్

సచివాలయంలో తన చాంబర్ పరిశీలించడానికి వచ్చిన వైనం

సీఎం చంద్రబాబుతో సమావేశం

ఏపీ అధికారిక చిహ్నానికి వన్నె తెచ్చారంటూ చంద్రబాబును కొనియాడిన పవన్



2లో



2లో

## జగన్ పులివెందుల పర్యటన వాయిదా...

పులివెందుల వెళ్లాలని భావించిన మాజీ సీఎం జగన్

ఈ నెల 21 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

నిర్ణయం మార్చుకున్న జగన్




2లో

## 21 నుంచి అసెంబ్లీ సమావేశాలు

2 రోజులపాటు నిర్వహించే అవకాశం

# 21న తెలంగాణ కేబినెట్ భేటీ!



పదేపదే చెబుతున్న నేపథ్యంలో దానికోసం నిధుల సమీకరణ, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు వంటి అంశాలపై మంత్రివర్గం చర్చించనుంది. సుమారు 42 లక్షల మంది రైతులకు రుణమాఫీకి సుమారు రూ.32,000 కోట్ల నిధులను ఎలా సమకూర్చుకోవాలన్న అంశంతో పాటు దానికి సంబంధించి విధి, విధానాలపై అధికారులకు మంత్రివర్గం దిశానిర్దేశం చేసే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. రాష్ట్ర ఆదాయం పెంచుకునేందుకు వనరుల సమీకరణ, ప్రత్యామ్నాయ, నూతన మార్గాల అన్వేషణపై కేబినెట్ చర్చించనుంది.

**రాష్ట్రాల మధ్య అపరిష్కృత అంశాలపై కీలక నిర్ణయం..**

రాష్ట్ర పునర్విభజన జరిగి పదేళ్లు పూర్తి అవుతున్న తరుణంలో పునర్విభజన చట్టానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై కేబినేట్‌లో చర్చించనున్నట్టుగా తెలిసింది. ఈ నేపథ్యంలోనే వివిధ శాఖలు అధికారులు పలు అంశాలపై ని వేదికలు సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా నేడు జరిగే కేబినేట్‌లో ఎపి, తెలంగాణ విభజన వివాదాలపై మంత్రివర్గం చర్చించనుంది. రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ధాన్యం పెంపు మార్గాలపై సమావేశంలో చర్చించనుంది. పునర్విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10లోని వందకుపైగా ఆస్తుల విభజన, హైదరాబాద్‌లో ఎపికి కేటాయించిన భవనాల స్వాధీనం, బకాయిల వివాదాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. వీటికి సంబంధించిన వివరాలతో నివేదిక తయారు చేస్తున్న ఆర్థిక శాఖ కేబినెట్ ముందు పెట్టనుంది. ఎపితో చర్చించేందుకు కమిటీ ఏర్పాటు చేసి కొన్ని అంశాలు చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

**ధాన్యం కొనుగోళ్లు, చెల్లింపులపై..**

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ, రైతులకు చెల్లింపులు, ఖరీఫ్ పంటల సాగు, పెట్టుబడి నిధుల అంశంపై కూడా కేబినెట్ సమీక్షించనున్నట్టుగా తెలుస్తోంది. అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనుగోలు, ప్రాసెసింగ్, నష్టం తదితర అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం. రానున్న ఖరీఫ్ పంటల ప్రణాళికపై కూడా కేబినెట్‌లో చర్చ జరుగనున్నట్టుగా తెలిసింది. విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతులకు అవగాహన కార్యక్రమాలపై చర్చించే అవకాశం ఉంది.

# రాష్ట్రంలో 'నీట్' మంటలు

## పేపర్ లీకేజీపై హైదరాబాద్‌లో 'స్టూడెంట్ మార్చ్'

## 'నీట్' రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్



హైదరాబాద్/హిమాయత్‌నగర్/పంజగుట్ట: నీట్ పరీక్ష లీకేజీపై దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలు తెలంగాణకూ పాకాయి. నీట్ పరీక్ష రద్దు చేసి, మళ్లీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హైదరాబాద్‌లో వివిధ విద్యార్థి సంఘాల నేతృత్వంలో స్టూడెంట్ మార్చ్ జరిగింది. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్ యూ, విద్యార్థి జనసమితి, ఆమ్ ఆద్మీ పార్టీ విద్యా ర్థి విభాగం, ఏఐవైఎఫ్, డీవైఎఫ్ఐ, పీవైఎల్, వి ద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యా లీ జరిగింది. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఎన్‌టీఏను రద్దు చేయాలని, నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. దేశంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నీట్ పరీక్ష అవకతవకలు, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్.మూర్తి అధ్యక్షతన సభ జరిగింది. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నా గరాజు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి ఆజాద్ తదితరులు మాట్లాడారు.అవకతవకలకు పాల్పడిన, పేపర్ అమ్ముకున్న ఎన్‌టీఏ చైర్మన్, డైరెక్టర్ల పాత్రపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఎన్‌టీఏను రద్దు చేసి తిరిగి ఆయా రాష్ట్రాలు పరీక్ష నిర్వహించుకునే వెసులుబాటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న మంత్రులు దీనిపై స్పందించడం లేదని, పరీక్ష పే చర్చ అనే మోదీ పరీక్షలు లీకేజీలపై నోరుమెదపడం లేదని, సాక్షాత్తు విద్యాశాఖ మంత్రి రెండుచోట్ల అవకతవకలు జరిగాయని ఒప్పుకున్న తర్వాత కూడా మౌనం పాటించడం వెనుక ఎవరి ప్రయోజనాల కోసం అని ప్రశ్నించారు.

**మళ్లీ పరీక్షపై విద్యార్థుల్లో భయం భయం**

అన్నీ సక్రమంగా జరిగి ఉంటే ఇప్పటికే రాష్ట్రస్థాయి ర్యాంకులు వచ్చేవి. విద్యార్థులు తమకు ఎక్కడ సీటు వస్తుందోనన్న అంచనా కూడా వచ్చేది. కానీ నీట్ పేపర్ లీక్ కావడంతో.. విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. మళ్లీ నీట్ పరీక్ష నిర్వహిస్తే తాము తీవ్రంగా నష్టపోతామని అంటున్నారు. మళ్లీ చదివి రాస్తే ఇవే ర్యాంకులు వస్తాయన్న గ్యారంటీ ఉండబోవన్నారు. అంతేగాక కాలేజీ యాజమాన్యాలు కూడా మళ్లీ పరీక్ష అంటే విద్యార్థులకు తీవ్రమైన మానసిక వేదనే ఉంటుందన్నారు.

**ఉద్రిక్తంగా మారిన చలో రాజ్‌భవన్**

నీట్ పరీక్ష రద్దు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన చలో రాజ్‌భవన్‌లో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. గేట్లు ఎక్కిన నాయకులను పోలీసులు అడ్డుకొని కిందకు దింపి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు, బీఆర్ఎస్‌వీ నాయకులకు తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తుంగ బాలు మాట్లాడుతూ ఎక్కడా లేనివిధంగా ఒక ప్రవేశ పరీక్షలో 67 మంది అభ్యర్థులు 720కి 720 మార్కులు సాధించడం గిన్నిస్ రికార్డు సాధించినట్లే అని ఎద్దేవా చేశారు.

# కార్పొరేట్ ఆస్పత్రులపై ఉక్కుపాదం

**ఆరోగ్యశ్రీ వైద్య చికిత్సల ప్యాకేజీని 30 శాతం పెంచాం**

**కేసీఆర్ కిట్‌లో భారీ కుంభకోణం జరిగింది**

**మీడియాతో చిట్‌చాట్‌లో**

**వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**



హైదరాబాద్: ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రులను నిబంధనలకు విరుద్ధంగా నడిపితే వాటిపై ఉక్కుపాదం మోపుతామని వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. వివిధ ప్రొసీజర్లకు ఎంత బిల్లు వేస్తారనేది ఆయా ఆస్పత్రులు ఆరుబయట బోర్డులపై ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో చేసే చికిత్సలకు అయ్యే ఖర్చు కూడా తాము బోర్డులపై ప్రదర్శిస్తా మన్నారు. మంగళవారం మంత్రి దామోదర రాజనర్సింహ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. వైద్య,ఆరోగ్యశాఖలో సంస్కరణలకు శ్రీకారం చుట్టామని చెప్పారు. ప్రైవేటు హాస్పిటళ్లు, మెడికల్ షాపులు, హోటళ్లు, రెస్టారెంట్లపై నిరంతర పర్యవేక్షణకు మూడు వేర్వేరు టాస్క్‌ఫోర్స్‌లు నియమించబోతున్నామని వెల్లడించారు. క్లినికల్ ఎస్టాబ్లిబ్‌మెంట్ యాక్ట్ కఠినంగా అమలు చేసి, ప్రైవేటు హాస్పిటళ్ల దోపిడీని నియంత్రిస్తామని తెలిపారు. ఇందుకు ఓ టాస్క్‌ఫోర్స్ పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో నకిలీ మెడిసిన్ తయారీ, ట్రాన్స్‌పోర్టేషన్, మెడిసిన్ ధరల నియంత్రణ, మెడికల్ షాపుల్లో తనిఖీలు తదితర అంశాలను పర్యవేక్షించేందుకు మరో టాస్క్‌ఫోర్స్, ఆహారకల్తీ చేసే వారిపై కఠిన చర్యలకు మూడో టాస్క్‌ఫోర్స్ పనిచేస్తుందన్నారు. ఈ మూడు టాస్క్‌ఫోర్స్‌లు నేరుగా తనకే రిపోర్ట్ చేస్తాయని చెప్పారు.

**ఐదేళ్లు నిండిన అందరినీ బదిలీ చేస్తాం**

ఐదేళ్లు నిండిన డాక్టర్లు, నర్సులు, ఇతర వైద్య సిబ్బందిని బదిలీ చేసితీరుతామని దామోదర రాజనర్సింహ తెలిపారు. ఈ విషయంలో సంఘాల నేత లు సహా ఎవరికీ మినహాయింపు ఉండబోదన్నారు. ఆస్పత్రుల్లో పాతుకుపోయిన డాక్టర్లు, కాలేజీల్లో పాతుకుపోయిన టీచింగ్ ఫ్యాకల్టీ అందరినీ బదిలీ చేస్తామని తెలిపారు. జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లను కూడా మారుస్తామన్నారు. సిటీలో పనిచేసే డాక్టర్ల కంటే, జిల్లాల్లో పనిచేసే వారికి ఎక్కువ వేతనాలు ఇస్తామని, ఇందుకు అనుగుణంగా హెచ్ఆర్‌ఏలో మార్పులు చేసేందుకు చర్యలు ప్రారంభించామన్నారు. త్వరలోనే జీఓ వస్తుందని చెప్పారు.

**65 ఏళ్లకు అడిషనల్ డీఎంఈల రిటైర్‌మెంట్**

తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను తెలంగాణ సెకండరీ హెల్త్ కేర్ డైరెక్టరేట్‌గా మార్చుతున్నామని మంత్రి తెలిపారు. టీవీవీపీ ఉద్యోగులందరికీ ట్రెజరీ ద్వారా జీతాలు అందజేస్తామన్నారు. ఇప్పుడు తాము టీవీవీపీ డైరెక్టర్, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్, మెడికల్ కార్పొరేషన్ ఎండీ పోస్టులు సృష్టిస్తున్నామని చెప్పారు. అడిషనల్ డీఎంఈల రిటైర్‌మెంట్ వయసు 65 ఏళ్లకు పెంచుతామని మంత్రి వెల్లడించారు. ఫిర్యాదుల కోసం త్వరలోనే టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని, మండలానికో పాలియేటివ్ కేర్ సెంటర్ నెలకొల్పుతామన్నారు.

**కార్పొరేషన్‌తో రూ. 9 వేల కోట్ల అప్పు చేశారు**

బీఆర్ఎస్ సర్కారు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ కార్పొరేషన్ అని పెట్టి, దాని ద్వారా బ్యాంకుల నుంచి రూ. 9 వేల కోట్ల అప్పులు చేసిందని దామోదర వెల్లడించారు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లను తాత్కాలికంగా నిలిపివేశామని, కేసీఆర్ కిట్‌లో పెద్ద ఎత్తున స్కామ్ జరిగిందన్నారు.

ఆ రెండు పథకాల్లో మార్పులుచేర్పులు చేసి కొత్త రూపంలో తీసుకొస్తామని తెలిపారు. ఆరోగ్యశ్రీ వైద్య చికిత్సల ప్యాకేజీలో 30 శాతం పెంచినట్టు తెలిపారు. ఇక నుంచి పేదల ఉచిత వైద్యం కోసం తెల్ల రేషన్‌కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులంటూ కాకుండా, కేవలం ఆరోగ్యశ్రీ కార్డులనే పరిగణనలోకి తీసుకుంటామంటారు. అయితే తెల్లరేషన్ కార్డున్నవారు ఆరోగ్యశ్రీ కార్డులు తీసుకోవాలన్నారు.

**డీహెచ్ పనితీరుపై అసంతృప్తి**

ప్రజారోగ్య సంచాలకుడు డాక్టర్ రవీందర్‌నాయక్ పనితీరుపై మంత్రి దామోదర రాజనర్సింహ అసంతృప్తి వ్యక్తంచేశారు. వివిధ విభాగాల అధిపతుల పనితీరును తాను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నానన్నారు.

**యాక్సిడెంట్ కేసులో లక్ష వరకు ఉచిత వైద్యం...**

రాష్ట్రంలోని ప్రధాన రహదారులపై ప్రతి 35 కిలోమీటర్లకు ఒకటి చొప్పున మొత్తం 75 ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారి ప్రాణాలు కాపాడేందుకు తమిళనాడు తరహా వ్యవస్థ అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. యాక్సిడెంట్‌లో గాయపడిన వారికి, వారి ఆర్థికస్థితితో సంబంధం లేకుండా అన్ని ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో రూ.లక్ష వరకూ ఉచితంగా ట్రీట్‌మెంట్ అందించేలా ఈ పథకం ఉంటుందన్నారు.

# గంగమ్మ దత్తత తీసుకుంది

ఎన్నుకున్నారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు ఇదివరకెప్పుడూ చూడని తీర్పునిచ్చారు. చరిత్ర సృష్టించారు' అని మోదీ పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వ తొలి నిర్ణయం రైతులకు, పేదలకు సంబంధించినదని అన్నారు. వికసిత్ భారత్‌కు.. రైతులు, మహిళలు, యువత, పేదలు గట్టి మూలస్తంభాలుగా తాను పరిగణిస్తానన్నారు. 'విశ్వనాథుడు, గంగా మాత ఆశీస్సులు, కాశీ ప్రజల ఆపార ప్రేమతో మూడోసారి దేశానికి ప్రధాన సేవకుడిని అయ్యే భాగ్యం నాకు దక్కింది. వరుసగా మూడోసారి నన్ను తమ ప్రతినిధిగా ఎన్నుకొని కాశీ ప్రజలు నన్ను ఆశీర్వదించారు.

ఇప్పుడు గంగా మాత కూడా నన్ను దత్తత తీసుకున్నట్లే కనపడుతోంది. నేనిక్కడి వాడిని అయిపోయాను' అని మోదీ అన్నారు. ప్రజాస్వామ్య దేశాల్లో ప్రభుత్వాలు వరుసగా మూడోసారి ఎన్నికకావడం అరుదని, భారత్ ప్రజలు దీన్ని చేసి చూపించారని ప్రధాని అన్నారు. భారత్‌లో 60 ఏళ్ల తర్వాత తమ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించిందన్నారు. 'యువత ఆకాంక్షలు, ప్రజల కలలు ఎక్కువగా ఉన్న భారత్ లాంటి దేశంలో 10 ఏళ్ల పాలన తర్వాత కూడా మరో అవకాశం రావడం ఘన విజయం. ప్రజల విశ్వాసానికి ప్రతీక' అని మోదీ అన్నారు.

**ప్రతి డైనింగ్ టేబుల్‌పై మన ఆహార ఉత్పత్తులు ఉండాలి**

ప్రపంచవ్యాప్తంగా ప్రతి డైనింగ్ టేబుల్‌పై మన ఆహార ఉత్పత్తులు ఉండాలని తాను కోరుకుంటున్నట్లు ప్రధాని మోదీ రైతులనుద్దేశించి అన్నారు. 'ప్రపంచ మార్కెట్ గురించి ఆలోచించాలి. పప్పులు, నూనె గింజల ఉత్పత్తిలో స్వయంసమృద్ధిని సాధించాలి. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిలో అగ్రగామిగా ఎదగాలి. బనారస్ లంగ్డా మామిడి, జౌన్‌పూర్ రాడిష్ రకం, గాజిపూర్ లేడీ ఫింగర్ రకం.. తదితరాలు నేడు విదేశీ మార్కెట్‌లకు చేరుతున్నాయి. ఒక జిల్లా.. ఒక ఉత్పత్తి చొరవతో, జిల్లా స్థాయిలో వ్యవసాయ ఉత్పత్తుల హబ్‌ల ఏర్పాటుతో ఎగుమతులు పెరుగుతున్నాయి. ప్రపంచ ప్యాకేజ్డ్ ఫుడ్ మార్కెట్‌లో భారత్‌ను మనమిప్పుడు కొత్త శిఖరాలకు తీసుకెళ్లాలి' అని మోదీ పేర్కొన్నారు.

# జగన్ పులివెందుల పర్యటన వాయిదా

## పులివెందుల వెళ్లాలని భావించిన మాజీ సీఎం జగన్

## ఈ నెల 21 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

## నిర్ణయం మార్చుకున్న జగన్

ఈ నెల 20న తాడేపల్లిలో వైసీపీ అసెంబ్లీ, లోక్ సభ అభ్యర్థులతో కీలక సమావేశం

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పులివెందుల పర్యటన వాయిదా పడింది. ఆయన రేపు పులివెందుల వెళ్లి, 21వ తేదీన తాడేపల్లి తిరిగి రావాలని తొలుత భావించారు. అయితే, ఏపీ అసెంబ్లీ సమావేశాలను 24వ తేదీ నుంచి 21కి మార్చడంతో, జగన్ పర్యటనలోనూ మార్పులు తప్పలేదు. ఈ నెల 20న తాడేపల్లిలో వైసీపీ కీలక సమావేశం జరగనుంది. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసిన వైసీపీ అభ్యర్థులతో పార్టీ అధినేత జగన్ సమీక్ష నిర్వహించనున్నారు. అదే సమయంలో, అసెంబ్లీ సమావేశాలపైనా చర్చించనున్నారు.

# కోతలపై ప్రశ్నిస్తే బెదిరింపులు

భయపెట్టారు. అసలే మహిళ.. ఆపై అద్దె ఇల్లు. చేసేదిలేక ట్వీట్‌ను తొలగించింది. ఈ విషయాన్ని కూడా ఎక్స్‌లో మళ్లీ పోస్టు చేసింది. 'ఎలాంటి ప్రభుత్వం ఇది..?!' (వాట్ కైండ్ ఆఫ్ గవర్నమెంట్ ఈజ్ దిస్) అంటూ అసహనం వ్యక్తంచేసింది. ఈ అంశాన్ని మహిళా జర్నలిస్టు రేవతి రీ ట్వీట్ చేస్తూ విద్యుత్తుశాఖ తీరుపై మండిపడ్డారు. ప్రశ్నించే హక్కు మీకు ఎక్కడిది? అనే రీతిలో అధికార యంత్రాంగం ప్రవర్తించడంపై ఫైరయ్యారు. విద్యుత్తు శాఖ విషయంలో పోలీసులు జోక్యం చేసుకోవడంపై ఆమె నిలదీశారు. ఈ పరిణామాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా స్పందించారు. సమస్యలపై ఎవరైనా ప్రశ్నిస్తే కేసులు పెడతారా? అని ఎక్స్ వేదికగా నిలదీశారు.

# జగన్ పులివెందుల పర్యటన వాయిదా...

ఈ నెల 20న తాడేపల్లిలో వైసీపీ అసెంబ్లీ, లోక్ సభ అభ్యర్థులతో కీలక సమావేశం

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పులివెందుల పర్యటన వాయిదా పడింది. ఆయన రేపు పులివెందుల వెళ్లి, 21వ తేదీన తాడేపల్లి తిరిగి రావాలని తొలుత భావించారు. అయితే, ఏపీ అసెంబ్లీ సమావేశాలను 24వ తేదీ నుంచి 21కి మార్చడంతో, జగన్ పర్యటనలోనూ మార్పులు తప్పలేదు. ఈ నెల 20న తాడేపల్లిలో వైసీపీ కీలక సమావేశం జరగనుంది. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసిన వైసీపీ అభ్యర్థులతో పార్టీ అధినేత జగన్ సమీక్ష నిర్వహించనున్నారు. అదే సమయంలో, అసెంబ్లీ సమావేశాలపైనా చర్చించనున్నారు.

# సచివాలయానికి వచ్చిన డిప్యూటీ సీఎం పవన్‌కు ఎదురెళ్లి స్వాగతం పలికిన సీఎం చంద్రబాబు

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు తొలిసారిగా సచివాలయంలోని చంద్రబాబు చాంబర్ కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు సీఎం చంద్రబాబు స్వయంగా ఎదురెళ్లి స్వాగతం పలకడం విశేషం. పవన్ ను ఆత్మీయ ఆలింగనం చేసుకున్న చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఇక చంద్రబాబు చాంబర్ లోని ఏపీ అధికారిక చిహ్నాన్ని చూపిస్తూ ... ఆ గుర్తుకు వన్నె తీసుకువచ్చారంటూ చంద్రబాబును పవన్ కొనియాడారు. అందుకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇరువురు సమావేశమయ్యారు. ప్రభుత్వ ఏర్పాటు అనంతరం చంద్రబాబు, పవన్ భేటీ కావడం ఇదే ప్రథమం. కాగా, పవన్ కల్యాణ్ చాంబర్ కు వచ్చిన సందర్భంగా ఆయనను పలువురు అధికారులు కలిశారు. పవన్ తనకు కేటాయించిన పంచాయతీరాజ్ శాఖ వ్యవహారాలపై ఆరా తీశారు. పవన్ తో సచివాలయానికి వచ్చిన వారిలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్ కూడా ఉన్నారు.

# 21 నుంచి అసెంబ్లీ సమావేశాలు

అమరావతి: ఈ నెల 21వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. తొలుత 19వ తేదీ అనుకున్నా, ఆ తర్వాత 24 నుంచి నిర్వహించాలని యోచించింది. ఎక్కువ మంది మంత్రులు ఇంకా బాధ్యతలు తీసుకోకపోవడం, పలు ఇతర కారుణాలతో 21 నుంచి సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు టీడీపీ వర్గాలు తెలిపాయి. 2 రోజులపాటు సమావేశాలు నిర్వహిస్తారని సమాచారం. మొదటిరోజు ఎన్నికైన ఎమ్మెల్యేల ప్రమాణం, రెండవ రోజు స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక నిర్వహిస్తారని చెబుతున్నారు.




## జాతీయ నులిపురుగుల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత.

### విస్తరణ అధికారి సముద్రాల సురేందర్

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 18 జన సముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో పి హెచ్ సి రావులపల్లి పరిధి లో జూన్ 20 వ తేది జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో విజయవంతం చేయడానికి ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్లకు, ఆశా కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమం తుంగతుర్తి మండల కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగుల భవనము లో నేడు నిర్వహించారు . ఈ కార్ర్యమంని ఉద్దేశించి ఆరోగ్య విస్తరణ అధికారి సముద్రాల సురేంద ర్ , మండల విద్య అధికారి బోయిని లింగయ్య మాట్లాడుతూ 1 నుండీ 19 సంవత్సరాల లోపు పిల్లలు శారీరక మానసిక ఎదుగుదలకు ఆల్బెండజోల్ మాత్ర 400 ఎం జి ని మాత్ర విద్యార్థులకు వేయించాలని కోరారు.. ఈ కార్యక్రమం నిర్వహించడానికి ప్రదేశము పరిశుభ్రంగా ఉంచి త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు నులిపురుగుల వలన శరీరంలో రక్తహీనత, అలసట, పిల్లల పెరుగుదల లేకపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో..... పీహెచ్ఎన్ సైదమ్మ,జానకమ్మ ,హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న, నరసింహా చారి , విజయ్ కుమార్, భూమిక, మౌనిక, సరిత ఏఎన్ఎంలు రజిత, స్వాతి భారతి శైలజ, జయమ్మ ,రూప కమల ,నాగమణి, ఆఫ్రీన్ , మని ఉమ , లీల, రమ వివిధ గ్రామాల ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## కొత్తపేటలో హేమలతండవాసులకు నీళ్ల కొరత.

### -ఎండాకాలం వచ్చిందంటే నీళ్ల ఇబ్బందులు తప్పట్లేదు అంటున్న గ్రామస్తులు.

జన సముద్రం న్యూస్ జూను 18 బయ్యారం మండలం కొత్తపేట గ్రామంలో ఎస్టి కాలనీ హేమ్ల తండా వాసులు గత ఆరు నెలల నుండి మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని అధికారులకు ఎంత మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదు ఏమి చేసేది లేక నీళ్లు ఎందుకు రావడం లేదని మిషన్ భగీరథ వర్కర్స్ ని గ్రామస్తులు నిలదీయడం జరుగుతుంది కొత్తపేట గ్రామంలో గంధం పెల్లి కి మంచినీటి బావ నుండి నీరు ఇస్తున్నారు కనీసం మిషన్ భగీరథ నీళ్లు కూడా అందని ఎస్టీ కాలనీ, హేమలతండ బజార్లో ఉన్నటువంటి సుమారు ఒక నాలుగు వందల కుటుంబాలకు నీళ్లు లేక బోర్లలో నీరు లేక చాలా ఇబ్బందులు పడుతూ ఎవరికీ తెలియజేసినా కూడా ఎటువంటి స్పందన లేకుండా పోయిందని ఆగ్రహంతో గ్రామ ప్రజలు రోడ్డుమీదికి వచ్చి నిలదీయడం జరిగింది ఇకనైనా అధికారులు స్పందించి ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## అక్రమ మట్టి వ్యాపారులపై నిర్లక్ష్య ధోరణి చూపిస్తున్న అధికారులు

### మట్టి వ్యాపారులు జెసిపి తో తవ్విన గుంటలలో పడి మృతి చెందిన గౌతమ్ కి న్యాయం ఎక్కడ.

### కలెక్టర్ చొరవ చూపించి దామర చెరువులో మట్టి తవ్విన వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలి.



జనసముద్రం న్యూస్ జూను 18 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో దామర చెరువులో పడి చనిపోయిన బాలుడు గౌతమ్ కి న్యాయం చేయాలంటున్న తల్లిదండ్రులుభూగర్భ శాఖ అధికారుల నిర్లక్ష్యం.బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలి కేంద్రంలో దామర చెరువులో గత సంవత్సరం ఫిబ్రవరి లో కొంతమంది అక్రమార్కులు మట్టి తొలకాలు జేసిబి సహాయం తో రాత్రి సమయంలో పెద్ద పెద్ద బావులు తీసి మట్టిని ట్రాక్టర్ లతో తొలుకొని విక్రయాలు చేయడం జరిగింది. ఆ విషయాన్ని అప్పుడే ఫోటోలతో సహా పారుదల శాఖ అధికారులకు పంపించడం జరిగింది ఇటీవల కురిసిన భారీ వర్షానికి అక్రమార్కులు బావుల వలె గుంతలు తీసి మట్టిని రాత్రికి రాత్రే తరలించినవి వర్షపు నీటితో నిండిపోయి నివురు గప్పిన మృత్యువు కోరలు సాపుకొని 9వ,తరగతి చదువుతున్న బాలుడు జనక గౌతమ్( సుమారు15 సంవత్సరాలు)ను మే 21 న బలితీసుకోవడం జరిగింది.గతంలో చెరువు లో తీసిన బావుల సమాచారం తెలిసినా కూడా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఇరిగేషన్ శాఖ వారి అలసత్వం స్పష్టంగా కనిపిస్తోంది. బాలుడి మరణం తరువాత ఆ శాఖ డి. ఈ ని వివరణ కోరగా వారు ఇచ్చిన సమాచారం ఏమిటి అంటే గత సంవత్సరమే జేసిబి యాజమాన్యం పై స్థానిక పోలీస్ స్టేషన్లలో పిర్యాదు చేసి పిలిపించి మాట్లాడడటం జరిగిందని. అప్పుడు వారు మళ్ళీ చెయ్యం అని చెప్పారట.అసలు అక్రమ మట్టి రవాణకు అనుమతి లేదని వారు స్పష్టంచేశారు.అనుమతులు లేకుండా చెరువులో మట్టి తొలకాలు చేసి బావులు తీస్తే దానిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. బాబు చనిపోయిన ప్రదేశంలో గతంలో ఒక మనిషి సునాయాసంగా నడిచి అవతలి ఒడ్డుకు చేరుకునే వీలుండేది.హాస్టల్ నుండి వచ్చిన విద్యార్థి స్థానిక చెరువు పై పాత అంచనా ఉంది.కానీ చెరువు మధ్యలో తీసిన బావులు (గుంతలు) వారికి అవగాహన లేకపోవడం వలన ఈత కొట్టుతూ ముందుకు పోవడం వలన అక్రమార్కులు తీసిన గుంటలు( సుమారు రెండు గండాలు) తెలియక అందులో మునిగి చనిపోయాడు.దీనికి భాధ్యత ఎవరు వహించాలి..? గుంటల సమాచారం గతంలో ఇచ్చినప్పుడు అధికారులు ఏమి చేశారు?మట్టి అక్రమ రవాణా చేసే వారికి వత్తాసు పాడారా..? ఏది ఏమైనా నిండు ప్రాణం బలైంది%ా%బాబు మరణానికి కారణమైన చెరువులో అనుమతి లేకుండా బావులు తీసిన అక్రమార్కులపై చర్య తీసుకొని ఆ కుటుంబానికి న్యాయం చెయ్యాలని స్థానిక ఎమ్మార్వో,జిల్లా కలెక్టర్ లకు కూడా తల్లిదండ్రులు పిర్యాదు ఇవ్వడం జరిగింది .అప్పుడు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సానుకూలంగా స్పందించి సమగ్ర దర్యాప్తు కు అదేశిస్తామని అన్నారు.అలాగే ప్రభుత్వం లో భాగస్వాములైనా, ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజా ప్రతినిధులు కూడా అక్రమార్కుల కు వ్యతిరేకంగా ఉండి, బాధితుల పక్షాన నిలబడి న్యాయం చేయాలని, అలాగే బాలుడు మృతి కారణమైన అనుమతి లేకుండా మట్టి కోసం బావులు తీసిన వారిపై,ఇరిగేషన్ అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు తప్పనిసరిగా చర్య తీసుకోవాలని, బాలుడి కుటుంబానికి న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## బిజిగిరి షరీఫ్ దర్గా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సహకారంతో దర్గాకు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ రాష్ట్రంలో పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం..



ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ గారు

జన సముద్రం న్యూస్ జమ్మికుంట జూన్ 18: జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గా లో మంగళవారం రోజున ఉర్సు ఉత్సవాలు భాగంగా గంధాలను తీసుకువచ్చి హజ్రత్, సయ్యద్ ఇంకుషావలి సమాదులకు వస్త్రాలు సమర్పించరు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ బిజిగిరి షరీఫ్ దర్గాను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతామనిఈ ప్రదేశం చాలా ఆహ్లాదకరంగా ఉంటుందని ఇక్కడికి భక్తులు కులాలకు, మతాలకు, అతీతంగా ఇక్కడికి వచ్చి ముక్కులు చెల్లించుకుంటారని కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్మకం , విశ్వాసంతో ఇక్కడికి వస్తున్నారు. వచ్చిన భక్తులకు దర్గా కమిటీ వారు సహకల సౌకర్యాలు కల్పిస్తున్నారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.బాబా ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వుండాలని నియోజకవర్గంలోని ప్రజలంతా పాడి పంటలు సమృద్ధిగా ఎదగాలని దేవుని కోరుకున్నానని అన్నారు.వోడితల ప్రణవ్ వెంట దర్గా కమిటీ సభ్యులతో పాటు కాంగ్రెస్ నాయకులు పొన్నగంటి మల్లయ్య,కొల్లూరు కిరణ్, సుంకరి రమేష్, సజ్జు, మోలుగురి సదయ్య, సతీష్ రెడ్డి, పుల్లూరి సదానందం, సంపత్,రాహుల్, నాగభూషణం,కొమరయ్య, రాజకుమార్, రాచపల్లి రమేష్, వెంకటరెడ్డి, రాందాస్, రాములు, మల్లేష్ ,తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జులై 7న వరంగల్ లో జరిగే 30 ఏళ్ల మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయండి

### ఎంఆర్ పిఎస్,ఎంఎస్ పి జిల్లా ఇన్చార్జులు బకరం శ్రీనివాస్,ఇరిగి శ్రీశైలం పిలుపు.



దామరచర్ల మండలం.జూన్ 18.(జనసముద్రం న్యూస్):మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో ఎంఎస్ పి నియోజకవర్గ ఇన్చార్జి మచ్చ ఏడుకొండలు మాదిగ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్ పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ,ఎంఆర్ పిఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ పాల్గొని ఇరువురు సంయుక్తంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు షెడ్యూల్ కులాలలోని అన్ని ఉపకులాలకు జనాభా నిష్పత్తి ప్రకారంగా పంపిణీ జరగాలని అస్తిత్వ ఆత్మగౌరవ పోరాటాలకు పురుడు పోసిన ఎంఆర్ పిఎస్ ఉద్యమం ఆవిర్భవించి జులై 7 నాటికి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని తెలిపారు,ప్రపంచంలో ఇంత ఘన చరిత్ర కలిగిన ఉద్యమం దండోరా ఉద్యమం అని అన్నారు,ఎంఆర్ పిఎస్ ఉద్యమం ఆవిర్భవించిన నాటి నుండి కేవలం మాదిగల కోసమే కాకుండా సమాజంలో అన్ని వర్గాల ప్రజా సమస్యల మీద వృద్ధులు ,వికలాంగులు, వితంతువులు పింఛన్ల పెంపు కోసం మరియు గుండె జబ్బు చిన్నారుల ఉచిత వైద్యం కోసం చేసిన పోరాటమే ఆరోగ్యశ్రీ కార్డు రూపకల్పనకు దారితీసిందని తెలిపారు,ఎంఆర్ పిఎస్ చేసిన పోరాటమే సమాజంలో అన్ని వర్గాలకు మేలు కలిగిందని తెలిపారు,తమ లక్ష్యసాధనైనా ఎస్సీ వర్గీకరణకు అతి త్వరలోనే మూడవసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్ డి ఏ ప్రభుత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు,జులై 7 నాటికి ఎంఆర్ పిఎస్,ఎంఎస్ పి శ్రేణులు గ్రామ మండల పూర్తిస్థాయి కమిటీలను పూర్తిచేసుకుని నల్ల షర్టు,నల్ల పాయింట్ డ్రెస్ కోడ్ తో జూలై 7న వరంగల్ నగరంలో జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతుకు లక్షలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు,ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా వ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామం నుండి ప్రతి మాదిగ బిడ్డ వరంగల్ కేంద్రానికి తరలిరావాలని విజ్ఞప్తి చేశారు,ఇట్టి కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ నియోజకవర్గ ఇన్చార్జి సండ్ర నాగరాజు,ఎంఆర్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంబయ్య,దైద రవి,కలకొండ హరీష్,రావులపాటి శ్రీను,మంద అంజి,మహంకాళి సురేష్,మోహన్,దైద సురేష్,మంద శివ,మంద శ్రీను,వల్లపు దాసు,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయాన్ని పరిష్కరించండి

### లిగచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్ గుడా లో గల సుమధుర అపార్ట్మెంట్స్ లో నెలకొన్న విద్యుత్ సరఫరా స మస్య పై మాజీ కార్పొరేటర్ సాయి బాబా మరియు విద్యుత్ శాఖ అధికారులు మరియు అపార్ట్మెంట్స్ వాసులతో కలిసి పర్యటించి,

### పరిశీలించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ 18 జూన్ జనసముద్రం న్యూస్అపార్ట్మెంట్ వాసులు మాట్లాడుతూ ప్రతి రోజు 18 సార్లు కరెంట్ పోతుంది అని ,కరెంట్ అంతరాయం ఏర్పడి తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నాం అని ఎమ్మెల్యే గాంధీ తో అపార్ట్మెంట్ వాసులు విన్నవించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సుమధుర అపార్ట్మెంట్ వాసుల విజ్ఞప్తి మెరకు కాలనీలో పర్యటించడం జరిగినది.కరెంట్ అంతరాయం తీవ్రంగా ఉంది అని రోజు కి 18 సార్లు కరెంట్ పోవడం చాలా బాధాకరం అని లో వోల్టేజ్ వలన కరెంట్ అంతరాయం ఏర్పడుతుంది అని ,ఈ సమస్య కు శాశ్వత పరిష్కారం చూడలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు. అవసరమైతే సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ,సాధ్యాసాధ్యాలను పరిశీలించి వెంటనే సమస్య పరిష్కారం అయ్యేలా చూడలని, అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యేలా చూడలని, మెరుగైన విద్యుత్ సరఫరాకు కృషి చేయాలని ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడలని ,ప్రశాంతమైన వాతావరణం కలిపించాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు . ఏ చిన్న సమస్య తన దృష్టికి వచ్చినా తప్పకుండా పరిష్కరిస్తానని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, శేరిలింగంపల్లి నియోజకవర్గం ను ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు చరణ్ , వేణుగోపాల్ గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజు, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ, నరేష్, నారాయణ, గోవింద్ ,రామిరెడ్డి, మరియు సుమధుర అపార్ట్మెంట్స్ చైర్మన్ చౌదరి, రామారావు, దేవి రెడ్డి, సుబ్బారెడ్డి, ప్రదీప్ కుమార్ రావు ,రాంనారాయణ రెడ్డి మరియు పాల్గొన్నారు.

## ఎస్ ఎల్ బిసి కల. నెరవేరబోతున్నది

### పదేండ్లుగా పడావుపడ్డ ఎస్ ఎల్ బి సి టన్నెల్ పనులను తిరిగి ప్రారంభిస్తున్నాం.

### దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్



జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్: 18 కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో దేవరకొండ రైతుల కన్నీరు తూడుస్తాం..దేవరకొండ నియోజక వర్గంలో ప్రతీ ఎకరాకు సాగునీరు అందిస్తాం.దేవరకొండ నా గుండెల నిండా ఉంది.పదవులకన్నా- నాకు ప్రజలు ముఖ్యం.. ప్రజల సమస్యలు తీర్చినప్పుడు కలిగే ఆనందం ఏ పదవిలో లేదు రాదు.నాకు దేవరకొండ ప్రజలు బావుంటే చాలు.ఏనాడు పదవుల కోసం ప్రాకులాడలేదు..జూన్ 28నాడు డిండి ప్రాజెక్టు నుండి అయకట్టుకు నీటి విడుదల . దేవరకొండ పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన ఇరిగేషన్ శాఖ ఎస్ ఈ లు,ఈ ఈ లు,డి ఈ లు, ఏ ఈ లతో అధికారులతో పెండింగ్ ప్రాజెక్టుపై సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలి. భూ సేకరణ ఆర్ అండ్ ఆర్ పనులను త్వరగా పూర్తి చేయాలి.డిండి కాలువల ఆధునికరణ ప్రతిపాదనలను సిద్ధం చేయాలి."పది గుడ్లు తిన్న పాము.. నేను ఉపాసమున్నా అని చెప్పినట్టు" దేవరకొండకు చుక్క నీళ్లు లేకుండా నాశనం చేసిన కేసిఆర్.. ఈ రోజు నాకేం తెల్వదు నేనేం చేయాలే అంతావాళ్లేనని ఆరోపించడం సరికాదు.గత పదేండ్లలో నల్గొండలో జరిగిన అభివృద్ధి శూన్యం.జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి రైతుల ఉసురుపోసుకుంది.రాబోయే రోజుల్లో ప్రజలందరికి సంక్షేమం అందిస్తాం.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఇరిగేషన్ శాఖ ఎస్ ఈ లు, ఈ ఈ లు, డి ఈలు, ఏ ఈ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రణాళిక ఆర్థిక నిర్మాణ పనుల సమావేశం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షతన 1వ మరియు 7వ స్థాయి (ప్రణాళిక,ఆర్థిక మరియు నిర్మాణపు పనులు) సమావేశము జరిగినది.ఈ సమావేశములో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి యన్. శోభారాణి,ఉపముఖ్య కార్యనిర్వాహణ అధికారి డి విష్ణువర్ధన్ రెడ్డి, మోటకొండూరు జెడ్పిటిసి పల్ల వెంకట్ రెడ్డి మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్టలో గిరి ప్రదక్షిణ

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట ప్రముఖ పుణ్యక్షేత్రంలో మంగళవారం గిరి ప్రదక్షిణ చేశారు.యాదగిరీశుడి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.మొత్తం రెండు కిలోమీటర్ల మేర గిరి ప్రదక్షిణ ఉండగా రాష్ట్రంలో ఈ సేవను ప్రారంభించిన తొలి ఆలయంగా యాదగిరిగుట్ట నిలిచింది.

## నీట్ పేపర్ లీకేజీ ఘటనలో నిందితులను శిక్షించాలి:జక్కినగేష్



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్:-దేశంలో జరిగిన నీటి పరీక్ష పేపర్ లీకేజీ సంఘటనపై విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం (బిఆర్ఎస్వి)జిల్లా ప్రధనకార్యదర్శి జక్కినగేష్ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.నీట్ పరీక్ష లీకేజీ పై కేంద్రం స్పందించకుండా ఎవరైతే రేట్స్ మార్కులు పొందారు వారి స్కోర్ కార్డు రద్దుచేసి వారి మళ్ళీ ఎగ్జామ్ నిర్వహించడం అంటే నీట్ అవకతవకలను పక్కదారి పట్టించడమే అని ఆగ్రహం వ్యక్తం చేశాడు.నీట్ పరీక్ష పై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని నిష్పత్తి చేయకుండా ఎన్ టిఎ ఏకపక్షంగా ఎవరిస్తుందన్నారు.పరీక్ష కంటే ముందు రోజు బీహార్ లోని పాట్నాలో 13 మంది పేపర్ లీకేజీ విషయంలో అరెస్టు చేశారని గుర్తు చేశాడు.హర్యానాలో ఒక పేపర్ నెంబర్ కలిగిన ఎనిమిది మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయన్నారు.రాజస్థాన్ గుజరాత్ లో కూడా ఇలాంటి లీకేజీ అంశాలు ముందుకు వచ్చాయని వాటిపై విచారణ ఎందుకు జరగలేదని ప్రశ్నించారు.పరీక్షకు హాజరైన 24 లక్షల మంది విద్యార్థులు రీ ఎక్షమ్ నిర్వహించి నీట్ రద్దు చేయాలన్నారు.నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.



# ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న రైస్ మిల్లర్ల యాజమాన్యం

**-"ఏ"గ్రేడ్ ధాన్యాన్ని "బి" గ్రేడ్ ధాన్యంగా రాసి రైతులకు నష్టం చేస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలి:మాజీ పిఎసిఎస్ చైర్మన్ సంజీవరెడ్డి**





యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో వడ్ల కొనుగోలుపై బీబీనగర్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ మరియు ప్రస్తుత డైరెక్టర్ వాకిటి సంజీవరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేస్తూ కొండమడుగు పిఎసిఎస్ సెంటర్ నుండి దాదాపు 22 వేల బస్తాల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని లోకల్ రైస్ మిల్లులకు వెళ్లిన వడ్లల్లో ఎటువంటి కటింగులు చేయలేదని తరువాత ఇంకా కొనుగోలు చేయవలసిన ధాన్యం విషయంలో డిఎం కి ఫోన్ చేయగా బయటి రైస్ మిల్లులకు వడ్లను పంపిస్తామని ఇక్కడ లోకల్ రైస్ మిల్లులలో సరిపోయాయని బయటి రైస్ మిల్లులకి పంపిస్తామని డిసిఓ లారీలను పంపించడం జరిగింది. వడ్లు బయటి రైస్ మిల్లులకు పంపితే వడ్లకు "ఏ" గ్రేట్ రాసి పంపేముందు వ్యవసాయ అధికారి చెక్ చేసి వడ్లు ఓకే ఉన్నాయని సర్టిఫై చేసి వెళ్ళాడని 16 మ్యాచార్ 15,14 మ్యాచార్ అని రాసి వడ్లు బాగా ఉన్నాయని "ఏ" గ్రేడ్ అని రాసి వెళ్ళడం జరిగిందని,తరువాత సెంటర్ ఇన్చార్జి తూకం వేసి ఒక్కొక్క లారీలో 900,850 బస్తాల ధాన్యం పంపడం జరిగిందని,దాంట్లో బయటికి వెళ్లిన తర్వాత సెంటర్ ఇన్చార్జికి గాని సీఈఓకి గాని ఎటువంటి సమాచారం లేకుండా కట్టింగులు చేశారని తాము రైతులకు ఎన్ని బస్తాలు ఒడ్లు కట్ అవుతున్నాయని చెప్పడానికి తమ దగ్గర ఎటువంటి సమాచారం లేదని బయటికి వెళ్లిన ధాన్యం రైస్ మిల్లర్లు కొనుగోలు చేసిన తర్వాత ట్రక్కు రసీదులు కూడా రావడం లేదని సీఈఓ కి సమాచారం ఇవ్వగా మిల్లర్ దగ్గరికి వెళితే లారీ వాళ్లతో పంపమని మిల్లర్లు చెప్పడం జరిగిందని ఎనిమిది రోజుల తర్వాత లారీ డ్రైవర్లు రసీదులు ఇచ్చారని రైతులకు బిల్లులు కొట్టాలని రైతులను పిలిపించి చూస్తే ట్రక్కు రసీదులలో:-(1)శ్రీ మిత్ర ఇండస్ట్రీస్ బచ్చన్నపేటకి "ఏ" గ్రేడ్ ధాన్యం 900 ధాన్యం బస్తాలకు గాను రైస్ మిల్లర్లు "బి" గ్రేడ్ అని రాసి 13 బస్తాలు కటింగ్ చేయడం జరిగింది.(2) వీరభద్ర ఇండస్ట్రీస్ మర్పల్లిగూడెం కమలాపూర్ కి "ఏ" గ్రేడ్ ధాన్యం 900 బస్తాలకు గాను "బి" గ్రేడ్ అని రాసి 18 బస్తాలు కటింగ్ చేయడం జరిగింది.(3) వీరభద్ర ఇండస్ట్రీస్ మర్పల్లిగూడెం కమలాపూర్ కి "ఏ" గ్రేడ్ ధాన్యం 850 బస్తాలకు గాను "బి" గ్రేడ్ అని రాసి 21 బస్తాలు కట్ చేయడం జరిగింది.(4) శ్రీమాత ఇండస్ట్రీస్ పంతిని హనుమకొండ కి" ఏ" గ్రేడ్ ధాన్యం 867 బస్తాలకు గాను" బి" గ్రేడ్ అని రాసి 30 బస్తాలు కటింగ్ చేయడం జరిగింది.కటింగ్ అయిన ధాన్యం 25 మంది రైతుల నుండి కొనుగోలు చేసింది.ఈ ధాన్యం బస్తాల కటింగ్ విషయంలో డీఈఓ ను వివరణ కోరగా సెంటర్ ఇన్చార్జి కి రైస్ మిల్లర్లు సమాచారం ఇచ్చారని చెప్పడం జరిగింది.తాము వెళ్లి అడగ సెంటర్ ఇన్చార్జికి గాని సీఈఓ కి గాని చైర్మన్ కి గాని మాజీ చైర్మన్,ప్రస్తుత డైరెక్టర్ కి గాని సమాచారం ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా రైతు మిల్లర్లు ధాన్యం కటింగ్ చేసి రసీదులు పంపించారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఈ విషయంలో డిఎం డీఈఓ నా సంఘమా ఎవరు ఈ నష్టం భరిస్తారో తెలియడం లేదని ఒక మాజీ చైర్మన్గా తాను ఊర్లో ఉన్న గనుక సెంటర్ కి వచ్చి అన్ని లారీలలో వెళ్లే ధాన్యాన్ని పరిశీలిస్తే చాలా బాగా ఉన్నాయని తానే దగ్గరుండి పంపియడం జరిగిందని అయిన కూడా "ఏ"గ్రేడ్ ధాన్యాన్ని "బి" గ్రేడ్ అని రాసి కటింగ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులకు అడగ రైస్ మిల్లర్లను అడగాలని చెప్పగా మిల్లర్ల వద్దకు వెళ్లి వివరణ కోరగా నాచర్ 20 వచ్చిందని వడ్లు తడిగా ఉన్నాయని తాము రైస్ మిల్లర్లతో నాచర్ 20 వస్తే వ్యవసాయ అధికారి సర్టిఫై కూడా చేయడని చెప్పడం జరిగింది. డిఎం,డీఈవోకు మరియు పై అధికారులకు సమాచారం ఇచ్చిన ఎటువంటి స్పందన లేదని ఈ విషయంపై డిఎం మరియు డిఇఓ సంబంధిత అధికారులు రైస్ మిల్లర్ల పై చర్యలు తీసుకొని రైతులకు తగు న్యాయం చేయాలని బీబీనగర్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ ప్రస్తుత డైరెక్టర్ వాకిటి సంజీవరెడ్డి కోరడం జరిగింది.

## జులై 7న వరంగల్ లో జరుగు మాదిగల ఆత్మ గౌరవ కవాతు విజయవంతం చేయండి

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, జూన్ 18 :- మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ స్థాపించి 30 సంవత్సరాల సందర్భంగా జూలై 7న వరంగల్ లో మాదిగల ఆత్మగౌరకవాతును నిర్వహించడం జరుగుతుంది. మంగళవారం జానకిపురంలో సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చిలక నాగరాజ్ మాదిగ, ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ మాట్లాడుతూ... మండలంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల గ్రామ కమిటీలు, మండల కమిటీలు నిర్వహించుచు వరంగల్లో మాదిగల ఆత్మగౌరవ గ్రామ గ్రామాన కమిటీలు సన్నాహక సమావేశాలు నిర్వహించుట జరుగుతున్నది. యువకులు, విద్యార్థులు డ్రెస్ కోడ్ కలిగి ఈ కవాతును విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ నాయకులు తాళ్లూరి ప్రకాష్, గద్దల ఉపేందర్, కోట దినేష్, కర్లకుంట దాసు, చిలక రేవంత్, కోట గోపి, కోట నాగబాబు, కోట లోకేష్, పెరబత్తిని పవన్ కళ్యాణ్, చిలక వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం నూతన విధానం

## తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి




జన సముద్రం ప్రతినిధి మునగాల జూన్ 18 మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కే సత్యనారాయణ లకు ఘనంగా స్వాగతం పలికిన సూర్యాపేట జర్నలిస్టులుజర్నలిస్టుల సంక్షేమం కోసం త్వరలో నూతన విధానం రూపొందిస్తున్నామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. మంగళవారం ఖమ్మంలో జరుగుతున్న టి యు డబ్ల్యూ జే ఐజేయు రాష్ట్ర మహాసభలకు వెళుతున్న సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, ఐజే యు జాతీయ కార్యవర్గ సభ్యులు కొణిజేటి సత్యనారాయణ లకు సూర్యాపేట జర్నలిస్టులు పూల బొకేలు, శాలువాలతో సన్మానించి ఘన స్వాగతం పలికిన సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన ఇల్లు, ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం పట్ల తమ సమస్యలు పరిష్కారం అవుతాయని జర్నలిస్టులలో ఒక రకమైన నమ్మకం, విశ్వాసం ఏర్పడ్డాయని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి శాసనసభ వ్యవహారాలు, ఓటు ఆన్ అకౌంట్, తదుపరి లోక్సభ ఎలక్షన్లు వరుసగా రావడంతో పరిపాలనపై దృష్టి కేంద్రీకరించే విషయం కొంత ఆలస్యమైందని తెలిపారు. అయితే రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో చర్చించడం జరిగిందని, మీడియా అకాడమీ చైర్మన్ గా తాను, సమాచార శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి తో చర్చించి జర్నలిస్టుల సంక్షేమ కోసం విధి, విధానాలు రూపొందిస్తే వెంటనే సంతకం చేసి అమలు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో జర్నలిస్టులలో ఈ ప్రభుత్వం పట్ల సానుకూల భావన లు ఏర్పడ్డాయని వెల్లడించారు. హెల్త్ కార్డుల విషయంలో ఏర్పడ్డ సమస్యలన్నింటినీ త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో 24 వేల అక్రిడిటేషన్లు కలిగి ఉన్నామని వివరించారు. అనర్హులకు అక్రిడిటేషన్లు అందకుండా ఒక క్రీమ్ లైన్ ఏర్పాటు చేస్తామని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు తప్పకుండా అక్రిడిటేషన్ వచ్చేలా చేస్తామని చెప్పారు. ఇటీవల రంగారెడ్డి జిల్లాలో జరిగిన కుటుంబం ఆత్మహత్య విషయంలో జర్నలిస్టుల బ్లాక్ మెయిల్ కారణంగా జర్నలిస్టుల వృత్తికి మచ్చ ఏర్పడిందని, ఇలాంటి విషయాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనర్హులు అక్రిడిటేషన్ పొందడం వల్ల జర్నలిజం వృత్తి, వ్యక్తిత్వము మసక బారే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెలతో ముగుస్తున్న అక్రిడిటేషన్ల గడువును మరో మూడు%ఎ% నెలలు పెంచి ఈ లోపుగా కొత్త అక్రిడిటేషన్ల విషయంలో మిస్ యూజ్ కాకుండా కసరత్తు ప్రారంభిస్తామని శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కొణిజేటి సత్యనారాయణ, యూనియన్ హర్యానా, బీహార్ రాష్ట్రాల అధ్యక్షులు, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కోశాధికారి రాజేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ, ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయకుమార్, నాగరాజు,రామకృష్ణ, హరి, జర్నలిస్టులు పాల్గొన్నారు.





## గడ్డం మురళి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన టి జె యు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా

యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.18)జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని తుక్కాపురం గ్రామానికి చెందిన టి జె యు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు తండ్రి గారు ప్రముఖ చిందు యాక్షగాన కళాకారుడు గడ్డం మురళి సోమవారం రోజు మృతి చెందారు.విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా వారి స్వగృహానికి వెళ్లి టిజెయు మండల టీం,జిల్లా టీం తో కలిసి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు వారి ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.ఈ సందర్భంగా షానూర్ బాబా మాట్లాడుతూ గడ్డం నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికీ టిజెయు అండగా ఉంటుందని తెలిపారు.అనంతరం అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గోన్నారు.ఈ కార్యక్రమంలో టి జె యు మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్,మండల కార్యదర్శి మేడి శ్రీనివాస్,టి జె యు జిల్లా కార్యవర్గ సభ్యులు గుర్రాల నాగరాజు,మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్న

## మహిళాకు హోంశాఖ కేటాయించడం పై హర్షం జిల్లా తెలుగు మహిళ అధికార ప్రతినిధి నరవ శశిరేఖ



జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు :కర్నూల్ జిల్లా తెలుగు మహిళ అధికార ప్రతినిధి నరవ శశిరేఖ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనితకు హోంశాఖ కేటాయించడం ఆశించదగ్గ విషయమని అన్నారు. అనిత సారథ్యంలో ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలు కాపాడుతారని, గంజాయి, లాంటి మత్తు పదార్థాలు రాష్ట్రంలో నామరూపాలు లేకుండా చేస్తారని మాకు పూర్తి నమ్మకం ఉంది అన్నారు. మహిళ హోం మంత్రి పరిపాలల్లో రాష్ట్రంలోని మహిళలందరూ కూడా సురక్షితంగా, ధైర్యంగా ఉంటారని విశ్వాసము కలుగుతుందని నరవ శశిరేఖ అన్నారు.

# ఆదివాసీల మంచిర్యాల కలెక్టరేట్ ముట్టడి

**పోడు సాగు దారులపై ఫారెస్ట్ శాఖ దౌర్జన్యాలు ఆపకుంటే పోరాటం ఉధృతం.**

**పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలి**

**జిల్లా కలెక్టరేట్ ను ముట్టడి చేసిన ఆదివాసీ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు.**

**రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలి.**

**జిల్లా ఇంచార్జి మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు స్పందించాలి.**



ఖానాపూర్ నియోజకవర్గ జన సముద్రం న్యూస్ జూన్ 18 తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం,తెలంగాణ రైతు సంఘం,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘల ఆధ్వర్యంలో మంగళవారం రోజున మంచిర్యాల జిల్లాలోని పోడు రైతుల సమస్యలు పరిష్కరించుట గురించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేయడం జరిగింది. ఈ సందర్భంగా పూసం సచిన్ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. మంచిర్యాల జిల్లాలో ఆదివాసీలు ఇతర పేదలు పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు.గతంలో కొంత భూమికి హాక్కుపత్రాలు వచ్చాయి. ఇంకా చాలా భూములకు రావాల్సి ఉంది.పోడు సాగున్న కొన్ని మండలను,గ్రామాలను పోడు జాబితాల్లో చేర్చలేదు.ఈ సంవత్సరం అటవీ శాఖ అధికారులు హాక్కుపత్రాలు వచ్చినవారిపై మరియు రానివారిపైన దాడులు చేస్తున్నారు. భూములను సాగు చేసుకునివ్వడం లేదు. జన్నారం మండలం తపాల్ పూర్ గ్రామానికి చెందిన ఆత్రం రాజును అన్యాయంగా అక్రమ కేసుల్లో ఇరికించి జైలుకు పంపారు.కోటపల్లి రేంజ్ పరిధిలోని అన్ని గ్రామాల్లో అటవీ హక్కు పత్రాలు వచ్చిన పోడు వ్యవసాయ భూములను సాగు చేసుకుని ఇవ్వకుండా అడ్డుపడుతున్నారు. బండారు రవి కుమార్ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ..కోటపల్లి మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన భాగాల చంద్రయ్య, బాగాల మల్లయ్య అను రైతులు తమ భూమిని దున్నుతుండగా అటవీశాఖ అధికారులు వారిని అక్రమంగా అరెస్టు చేసి రెండు రోజులు తమ కార్యాలయంలో బంధించారు.వారి వద్ద ఉన్న బైకును తీసుకుపోయి బంధించారు 20 రోజులు గడుస్తున్నా నేటికీ బైక్ ను ఇవ్వలేదు. సుపాక గ్రామంలో హక్కుపత్రం వచ్చిన భూములను దున్నుతుండగా అటవీశాఖ అధికారులు రైతులను వెళ్ళగొట్టారు. బొప్పారం గ్రామంలో హక్కుపత్రాలు రాని రైతులు ఎడ్లు నాగాళ్ళ తో దున్నుతుండగా ఏడునాగాళ్ళను అటవీ అధికారులు తీసుకువెళ్ళారు. ఎర్మ పున్నం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. జిల్లాలో వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది. రైతులు విత్తనాలు వేస్తున్నారు.కానీ పోడు రైతులు ఎవ్వరు కూడా కనీసం వేసవి దుక్కి కూడా చేయలేదు.దండేపల్లి మండలం కోయపోచగూడెం ఆదివాసీలు ఫారెస్ట్ శాఖ అధికారుల మూలంగా అన్యాయానికి గురైనారు. ఈ గ్రామం పోడు జాబితా లేకుండా పోయింది.జిల్లాలో పోడు హక్కుపత్రాలు న్నప్పటికీ బ్యాంకు వారు పెట్టుబడి రుణాలు ఇవ్వకుండా తిప్పుకుంటున్నారు. దీనివలన ప్రైవేట్ వడ్డీ వ్యాపారులపైన ఆధారపడి వ్యవసాయం చేసుకోవాల్సిన దుస్థితి వస్తున్నాయి. కావున తమరు జోక్యం చేసుకొని ఈ క్రింది సమస్యలను పరిష్కరించాలని కోరుచున్నాము.1,పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలి 2,హక్కు పత్రాలు ఉన్న భూములను ట్రాక్టర్ తో దున్నుకొనివ్వాలి3,హక్కుత్రాలున్న భూములకు బ్యాంకు రుణాలు ఇవ్వాలి4,పోడు సాగుదారులపైన పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి 5,ఫారెస్ట్ శాఖలో బంధించిన పోడు రైతుల ట్రాక్టర్లను, బైకులను,నాగళ్ళను విడుదల చేయాలి6,పోడు సాగున్న ప్రతి మండలం,గ్రామాలను పోడు జాబితాలో చేర్చాలి7,ఫారెస్ట్ శాఖ అధికారుల వేధింపులు ఆపాలి. ఈ కార్యక్రమంలో సంకే రవి ఏఐ.కె.ఎస్ జిల్లా అధ్యక్షులు , బ్రహ్మయ్య తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు,బాగాల రాజన్న ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు , ఎలిగేటి లక్ష్మి,ఎస్సే.అబ్దుల్లా, ఆత్రం చిన్న రాజు,దోసండ్ల సునీత ,సిడం సమ్మక్క,సూర్ పటేల్ మద్దతు పలికిన సంఘాలు రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి, జి. ప్రకాష్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, కొమ్ముల బాపు నాయకపోడ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి, చల్లూరి దేవదాస్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు, జక్కుల మారయ్య తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, ఆర్.నగేష్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి, గోమాస వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు , అభినవ్, శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, మరియు ఆయా గ్రామాల నుండి ఆదివాసీ గిరిజన పేదలు పాల్గొన్నారు.

# నాడు చదువులకు ఆటపాటలకు కేరాఫ్ అడ్రస్ సైంట్ పీటర్స్ హైస్కూల్

## నేడు నిశ్శబ్దానికి కేరాఫ్ అడ్రెస్స్ గా మారిపోయింది

## అవేదన వ్యక్తం చేస్తున్న పూర్వ విద్యార్థులు



జనసముద్రం న్యూస్, జ్ఞానపురం,విశాఖపట్నం,జూన్18,సుమారు 6దశాబ్దాలపాటు విద్య తో పాటు క్రీడలు వినోదం లాంటి వివిధ రంగాల్లో విద్యార్థులకు సేవలు అందించిన సైంట్ పీటర్స్ హై స్కూల్ మరియు అప్పర్ ప్రైమరీ స్కూళ్లు నేడు నిశ్శబ్దానికి కేరాఫ్ అడ్రెస్స్ గా మారిపోయింది ఈ స్కూల్లో విద్యాను అభ్యసించిన పలువురు పూర్వ విధ్యర్థులు తమ యొక్క ఆవేదనని వ్యక్తం చేశారు,తాము ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు ఈ స్కూల్లోనే విద్యను అభ్యసించామని కానీ నేడు గత సంవత్సరం గా గత రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం వలన ఈ పాఠశాలను మూసివేశారని ఈ పాఠశాల లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను వేరే స్కూళ్లకు మార్చారని అలాగే ఉపాధ్యాయ సిబ్బందిని కూడా వేరే పాఠశాలకు తరలించారని చెబుతున్నారు,,కానీ నేడు రాష్ట్రంలో ప్రభుత్వం మారిందని కాబట్టి ఇప్పుడు అధికారంలో వున్న చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం గత ప్రభుత్వ నిర్ణయాన్ని ఒక సారి సమీక్షించి తిరిగి మూసివేసిన ఎయిడెడ్ పాఠశాలల ను తిరిగి పూనమ్ ప్రారంభించాలని తమలాంటి పూర్వ విద్యార్థులు అందరూ కోరుకుంటున్నారు అని చెబుతున్నారు,,అదే విధంగా ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఏంతో మంది పూర్వ విద్యార్థులు ప్రభుత్వ రంగంలో, ప్రైవేట్ రాజకీయ, పత్రిక, రంగాల్లో మంచి పలుకుబడి గల హొదాల్లో వున్నారని వారంతా కృషి చేస్తే వారికి క్రిస్టియన్ మిషనరీ ఫాదర్ల సహకరిస్తే స్కూల్ మరల ప్రారంభమవుతుందని అలకాని పక్షంలో కనీసం మిషనరీ ఆధ్వర్యంలో నైన కనీసం అన్ని పేద ధనిక వర్గాల వారికి అందుబాటులో వున్న ఫీజుల తో తిరిగి సైంట్ పీటర్స్ పాఠశాలలో అన్ని తరగతులను నిర్వహించాలని తాము కోరుకుంటున్నామని పలువురు విద్యార్థులు తమ యొక్క ఆశాభావాన్ని వ్యక్తం చేశారు,,



# వసతి గృహాల్లో దోమల మందు పిచికారి..

## అసిస్టెంట్ మలేరియా అధికారి జై గోవిందరావు వెల్లడి

జన సముద్రం. న్యూస్ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 16హాస్టల్ విద్యార్థులు వర్షాకాలంలో జాగ్రత్తగాను అప్రమత్తంగా ఉండాలని వ్యాధులు భారీ పడకుండా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఏలూరు కార్పొరేషన్ మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బి మాలతి సూచించారు స్థానిక అమీనా పేట హాస్టల్ సముదాయములో దోమల నివారణ మందు పిచికారి కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఏలూరు కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రతి హాస్టల్లో దామల నిర్మూలన చర్యలు గైకొనుచు దోమల నిర్మాణ కు 5% ACM( ఆల్ఫా సైఫా మిత్రిన్) పిచికారి చేయడం వలన దోమల వ్యాప్తి నరకట్టుకోవచ్చని తద్వారా హాస్టల్ విద్యార్థులకు దోమల కొట్టకుండా సంరక్షించుకోవచ్చు అని, దోమ కాటుపట్ల విద్యార్థుల అప్రమత్తంగా ఉండాలని దోమ కాటు వల్ల ప్రాణాంతక వ్యాధులను మలేరియా వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని కాబట్టి విద్యార్థులు ఎవరైనా జ్వరంతో బాధపడితే అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్య సిబ్బంది సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి జే.గోవింద రావు మలేరియా సూపర్వైజర్ వేణు హెల్త్ అసిస్టెంట్స్ మేక శ్రీనివాసరావు,సిహెచ్ బాబు,దుర్గారావు ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



# జూలకంటి బ్రహ్మారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన పాత్రికేయులు

జనసముద్రంన్యూస్, జూన్ 18, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి ని పాత్రికేయులు వెల్దుర్తి గ్రామంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు .శుభాకాంక్షలు తెలిపిన పాత్రికేయులలో ఆంధ్రప్రభ ఇన్చార్జ్ పగిడిపల్లి విజయ్, కుందూరు శ్రీనివాస్ రెడ్డి, ఉప్పలపాటి కళ్యాణ్ కుమార్, ఆలేటి మరియదాసు, చంద్రారెడ్డి, నాగేండ్ల అంజి, రాజేష్, బి.శ్రీనివాసరావు, వెంకటేష్, నరేష్ తదితరులు ఉన్నారు.



# సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు

## కల్పించాలి ": జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ జయ ప్రకాష్ కు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచన

జన సముద్రంలో ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 17 దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి, దుస్సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఏలూరు జిల్లా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ జాయింట్ డైరెక్టర్ జయ ప్రకాష్ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ, నియోజకవర్గంలోని సంక్షేమ హాస్టళ్లలోని లోటు పాట్లు గుర్తించేలా ఉన్నతాధికారులు హాస్టళ్లను స్వయంగా తనిఖీలు చేయాలని సూచించారు. సంక్షేమ హాస్టళ్ల లోని టాయిలెట్స్ నిర్వహణ, మౌలిక వసతుల కల్పనపై మెరుగైన చర్యలు చేపట్టాలని , వసతి గృహాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఉన్నప్పుడే వారు చదువుల్లో మరింత ఉన్నతంగా రాణిస్తారని చింతమనేని ప్రభాకర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సహాయ అధికారి బీ.రమేష్ సహా పలువురు సిబ్బంది పాల్గొన్నారు..మీడియా విభాగం, దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ వారి కార్యాలయం.

# రెడ్డి అప్పల నాయుడు గారికి "మాల మహానాడు" నాయకులచే ఆత్మీయ సత్కారం

## పలువురి అభినందనలు..

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్. జూన్ 17 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేసిన జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పల నాయుడును మంగళవారం చెంచులకాలనీ లోని వారి స్వగృహంలో, ఏలూరు జనసేన పార్టీ కార్యాలయంలో మాల మహానాడు నాయకులు, మున్సిపల్ కార్మికులు మరియు పలు డివిజన్ కు చెందిన నాయకులు, కార్యకర్తలు, రెడ్డి అప్పల నాయుడు గారి అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు ఎంతో క్రమశిక్షణతో పార్టీ కోసం అంకితభావంతో పనిచేశారని, ఇకపై అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి వ్యక్తిగత దూషణలకు, ఘర్షణలకు పాల్పడవద్దని కూటమి ఇచ్చిన హామీలు అన్ని త్వరలోనే అమలవుతాయని చెప్పారు.. పార్టీ ప్రయోజనాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి కష్టపడిన ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలుపుతున్నానని రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరినీ పార్టీ గుర్తిస్తుందని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు అబ్బూరి అనిల్ బాబు, ఏలూరు జిల్లా జనరల్ సెక్రటరీ నిదిగట్టు పద్మారావు, మండల



అధ్యక్షులు కర్రి శంకర్, ఏలూరు టౌన్ సెక్రటరీ కల్లెపల్లి దుర్గారావు,మున్సిపల్ గ్రీన్ వెహికల్ యూనియన్ ప్రెసిడెంట్ రాజు, సభ్యులు బట్టు,సుగుణ రావు, గణేష్, జనసేన నాయకులు నగిరెడ్డి కాశీ నరేష్, పల్లి విజయ్,దాసరి బాబీ, రెడ్డి గౌరీ శంకర్, వేముల బాలు, ఎట్రించి ధర్మేంద్ర,జనసేన రవి, పైడి లక్ష్మణరావు, మాల మహానాడు కమిటీ సభ్యులు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక నేత అప్పలరాజు కు అంతిమ వీడ్కోలు

జనసముద్రం న్యూస్,జగదాంబ,విశాఖపట్నం,జూన్18విశాఖ జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ ) మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రి అప్పలరాజు (54)ఈ రోజు అనారోగ్యంతో 17 న సాయంత్రం 7 గంటలకు అకాల మరణం చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శులకు సభ్యులు కే లోకనాథం, జిల్లా కార్యదర్శి ఎం జగ్గు నాయుడు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్, బి జగన్, పి మణి, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఏ అజయ్ శర్మ, మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ, వై రాజు, ఎం సుబ్బారావు సిపిఎం ప్రజా సంఘాల నాయకులు పాల్గొని అప్పలరాజు పార్థవదేహానికి నివాళు లర్పించారు. అనంతరం జగదాంబ జోన్ పార్టీ కార్యదర్శి ఎం సుబ్బారావు అధ్యక్షతన సంతాప సభ జరిగింది. ఈ సభలో వక్తలు మాట్లాడుతూ జగదాంబ ఏరియా 32వ వార్డు కృష్ణా గార్డెన్ లో ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు. గత 25ఏళ్లుగా సీఐటీయూ, సిపిఎం పార్టీ సభ్యుడుగా పార్టీఅభివృదికి ఎంతో కృషి చేశారు. డి వై ఎఫ్ ఐ లో పనిచేస్తూ అనేక మంది యువకులను పార్టీలోకి తీసుకొచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఆటో యూనియన్ ను విస్తరించటానికి ఎనలేని కృషి చేశారు. వీరి భార్య వరుణ మహిళా సంఘం లో పనిచేసారు. తమ్ముడు గణేష్ ప్రస్తుతం అఖిలభారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీ వై ఎఫ్ ఐ) విశాఖ జిల్లా ఉపాధ్యక్షుడుగా, జగదాంబ జోన్ పార్టీ కమిటీ సభ్యు డు గా ఉన్నారు.అప్పలరాజు మృతి ఆటో కార్మికులకే కాకుండా మొత్తం కార్మిక వర్గానికి, పీడిత ప్రజానీకానికి తీరని లోటని తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.








# రైల్వే కోడూర్ అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని... మంత్రులను కలిసిన ఎమ్మెల్యే... మరియు ముక్కా వారి కుటుంబం

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 18 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి మరియు రైల్వే కోడూర్ కూటమి శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ రైల్వే కోడూర్ డేర్ అండ్ డైనమిక్ తెలుగుదేశం యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి మన రాష్ట్ర రహదారులు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది వారితో మాట్లాడుతూ రైల్వే కోడూర్ నియోజకవర్గానికి రోడ్లు భవనాల అభివృద్ధి పనులకు మీ వంతు మాకు పూర్తి సహకారం అందించాలని కోరడం జరిగినది అదేవిధంగా మన రాష్ట్ర రవాణా మరియు క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది మంత్రి రాంప్రసాద్ రెడ్డితో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోని కోడూరు బస్టాండ్ ను అత్యాధునిక సదుపాయాలతో నిర్మించాలని పత్రం అందజేయడం జరిగినది ఈ వినతి పత్రం తీసుకున్న రాంప్రసాద్ రెడ్డి స్పందించి 24/7 ఎప్పుడు అందుబాటులో ఉంటాను కోడూరు అభివృద్ధికి అందరం కలిసి తోడ్పడదాం అంటూ చిరునవ్వుతో చెప్పడం జరిగినది అంటూ చెప్పుకొచ్చారు...



# హైదరాబాద్‌లో ఎన్ఎండీసీ పరిశోధన సెంటర్

హైదరాబాద్, జూన్ 18: ఖనిజ ఉత్పత్తిలో అగ్రగామి ప్రభుత్వరంగ సంస్థయైన ఎన్ఎండీసీ.. తాజాగా హైదరాబాద్‌లో పరిశోధన-అభివృద్ధి కేంద్రాన్ని(ఆర్అండ్‌డీ సెంటర్) ప్రారంభించింది. ఖనిజ ఉత్పత్తి, ప్రాసెసింగ్, స్థిరమైన ఉక్కు సాంకేతికలో ఆవిష్కరణలే లక్ష్యంగా పటాన్‌చెరు వద్ద ఎనిమిది ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసిన సెంటర్ కోసం రూ.50 కోట్ల నిధులు వెచ్చించినట్లు కంపెనీ సీఎండీ(అదనపు) అమితావ ముఖర్జీ తెలిపారు. స్థిరమైన వృద్ధిని నమోదు చేసుకుంటున్న దేశీయ గనుల రంగంలో విప్లవాత్మక మార్పు లు చోటు చేసుకుంటున్నాయని ఈ సందర్భంగా ఆయన చెప్పారు.



# పవన్ కళ్యాణ్ కు Y ప్లస్ సెక్యూరిటీ... రేపు డిప్యూటీ సీఎం గా పదవీ బాధ్యతలు స్వీకరించడం

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 18 జనసముద్రం న్యూస్ జనసేన అధినేత పిఠాపురం ఎమ్మెల్యే.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రభుత్వం భద్రత పెంచింది.ప్లస్ సెక్యూరిటీతో పాటు ఎస్కార్టు, బుల్లెట్ ప్రూఫ్ కారును కేటాయించింది. కాగా ఇవాళ సచివాలయం కు వెళ్లనున్న పవన్ తను చాంబర్ ను పరిశీలించనున్నారు. రేపు ఆయన డిప్యూటీ సీఎం గా పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. పవన్ అభిమానులకు ఆంధ్ర రాష్ట్రంలో మరియు తెలంగాణలో రేపు ఒక పండగ వాతావరణం ఏర్పడుతుందని విశ్లేషకులు అభిమానులు చెప్పుకొచ్చారు...



# ఏమిఅప్పారెడ్డి...?? పులివెందులలో నువ్వు రాజీనామా చెయ్.. బ్యాలెట్ పేపర్ల ద్వారా మల్ల ఎలక్షన్స్ పెట్టుకుందాం

## నీ పులివెందుల నియోజకవర్గంలో బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటింగ్ జరుపుదాం..

## పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ కు .. బుద్ధా వెంకన్న సవాల్..

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 18 జనసముద్రం న్యూస్ ఆంధ్రప్రదేశ్ ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా అబద్ధపు మాటలు చెబుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, ప్రజలకు తప్పుడు చూసిన లివడం సరికాదన్నారు.. దమ్ముంటే జగన్ పులివెందులలో రాజీనామా చేయాలి బ్యాలెట్ పేపర్ విధానంలో మళ్లీ ఎన్నికలకు వెళ్దాం మొన్న వచ్చిన మెజారిటీ కూడా జగన్‌కు వస్తుందా అసలు జగన్ గెలుస్తారో లేదో చూద్దాం.. గత ఎన్నికల్లో జగన్‌కు 151 సీట్లు వస్తే అది విజయమా.... అదే మాకు 164 సీట్లు టిడిపికి వస్తే ఈవీఎంలపై మాట్లాడతారాలి ఇప్పటికైనా జగన్ చిలక జోస్యం ఆపాలి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న విలేకరుల సమావేశంలో మాట్లాడడం జరిగినది..

# మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గారికి వినతి పత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

## ప్రైవేటు పాఠశాలల బస్సుల ఫిట్నెస్ ను తనిఖీ చేయాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ జూన్ 18:హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రైవేటు పాఠశాలల డిగ్రీ కళాశాలల బస్సు లను ఫిట్నెస్ ను తనిఖీ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచె వేణు గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ మాట్లాడుతూ.. హుజురాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రైవేట్ పాఠశాలల మరియు డిగ్రీ కళాశాలలో బస్సులు రవాణా శాఖ నిబంధనలు పాటించడం లేదని బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కిస్తూ బస్సు కిటికీలకి గ్రిల్స్ పెట్టకుండా బస్సుల్లో ఫైర్ సేఫ్టీ, ఫాస్టడ్ కీట్ లేకుండా క్లీనర్లను ఉంచకుండా విద్యార్థులను తీసుకెళ్తున్నారని ఇలా నిర్లక్ష్యం వహిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం లేదని అన్నారు వేంటనే ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రైవేటు పాఠశాలల డిగ్రీ కళాశాలల బస్సు లను ఫిట్నెస్ తనిఖీ చేయాలని అలాగే డ్రైవర్ల లైసెన్స్ లను తనిఖీ చేయాలని దాదాపు 30 బస్సు లకు పైగా ఉంటాయని అందులో ఫిట్నెస్ లేని బస్సులను గుర్తించి వాటి సీజ్ చేసి ఆయా ప్రైవేటు పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని వెంకటేష్




కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, ఏఐఎస్ఎఫ్ మండల సహాయ కార్యదర్శి రాపేల్లి రోహిత్, లంక దాసరి రాహుల్, అభిలాష తదితరులు పాల్గొన్నారు.

# అహింసా విశ్వ మానవ కళ్యాణం ఆవిష్కరణ

## ఈటెల ప్రజాసేవలు ఆదర్శప్రాయం..

## మానవుల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు ఆధ్యాత్మిక గురువు డాక్టర్ నాగుల సత్యం గౌడ్...

జన సముద్రం న్యూస్ జూన్18:ఇటీవల గెలిచిన మల్కాజ్గిరి బిజెపి పార్లమెంటు సభ్యులు రాజేందర్ గారు సేవాభావమే జీవిత లక్ష్యంగా ఎంచుకొని, తన వద్దకు ఎవరు వచ్చిన సాధ్యమైనంత వరకు సహకరిస్తూ, తన జీవితాన్నే ప్రజాసేవకు అంకితం చేసిన మహానుభావుడని, ఈటల నిస్వార్థ సేవలు ఆదర్శప్రాయం అని ప్రజాకవి రచయిత మానవ విలువ పరిరక్షణ జాతీయ దక్షులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు, తత్వవేత్త బ్రహ్మశ్రీ డాక్టర్ నాగుల సత్యం గౌడ్ తన నిస్వార్థ సేవలను కొనియాడారు. అనంతరం సన్మార్గం అమ్మ లాంటిది, అనే సంకల్పంతో సత్యం గౌడ్ రూపొందించిన.. అహింసా విశ్వ మానవ కళ్యాణం.. అనే కవిత సంకలనాన్ని ఈటీవల గెలిచిన మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ హైదరాబాద్ సామీర్పేటలోని తన నివాసంలోని మీటింగ్ హాల్లోని ఆవరణలో మంగళవారం ఆవిష్కరించారు... దీనికన్నా ముందు ఇటీవల మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులుగా ఘనవిజయాన్ని సాధించినందుకు గాను సత్యంగౌడ్, ఈటలను మర్యాదపూర్వకంగా కలిసి బొకేను అందజేసి, పట్టు కిరీటాన్ని ధరింపజేసి, పట్టుశాలవ కప్పి అహింసా విశ్వమానవ కల్యాణం అనే కవిత జ్ఞాపకను అందజేసి ఘనంగా సత్కరించారు.. అనంతరం ఈటెల మాట్లాడుతూ.. సత్యంగౌడ్ రచనలు వారి సామాజిక సేవలు సమాజానికి



ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నరు. ప్రతి ఒక్కరు సేవా భవాని ఆలవరుచుకొని, సమాజ సేవలో భాగస్వాములై, మనం ఏర్పరచుకున్న విలువలను కాపాడుకుంటూ, విలువైన పౌరులుగా ఎదగాలన్నారు. మంచి మానవత్వాన్ని పెంపొందించుకొని సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాధి లాంటి స్వార్థంను వదులుకొని నవభారత నిర్మాణానికి పునాదిగా నిలవాలి అన్నారు. విద్యార్థులు యువత చెడు వేసినాలకు, ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండి, తల్లిదండ్రులు గురువులు కన్న కలలు నెరవేర్చే దిశగా ముందుకు సాగుతూ ప్రయోజకులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని సంపత్ గౌడ్ మంచిర్యాల రవి నాయకులు విద్యావేత్తలు కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుని కలిసిన లంబాడీల ఐక్యవేదిక నాయకులు

దామరచర్ల మండలం.జూన్ 18.(జనసముద్రం న్యూస్):లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ నియోజకవర్గ లంబాడి ఐక్యవేదిక కోఆర్డినేటర్ ఆర్ సూర్య నాయక్ మరియు దామరచర్ల మండలానికి చెందిన గిరిజన ముఖ్య నాయకులు రాష్ట్ర మంత్రి జూపల్లి శ్రీధర్ బాబుని కలిసి మైనర్ గిరిజన బాలిక హత్యపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు,అనంతరం రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ బ్రతుకు దేరువుకు హైదరాబాద్ పట్టణానికి వలస వచ్చిన బానోత్ నరేష్,శారద దంపతుల కుమార్తె మైనర్ గిరిజన బాలిక బానోతు వసంత బాయి(12 సంవత్సరాలు)అదృశ్యమై హత్యకు గురికావడం జీర్ణించుకోలేని విషయమని అన్నారు,అలాగే హత్యపై సమగ్ర విచారణ జరిపి నిందితులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు,దీనిపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి నిందితులు ఎంతటి వారైనా వెంటనే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే బాధిత గిరిజన కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు,అనంతరం నడిగడ్డ తండా నుండి మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ చౌరస్తా వరకు కుల ప్రజా మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి దోషులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు,ఇట్టి కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త రమేష్ నాయక్,కిషన్ నాయక్,ప్రసాద్ భూక్య,ఆంగోత్ రాంబాబు,జాటోత్



సంజీవ్ నాయక్,ఇస్లావత్ శరత్ నాయక్,మూడవత్ రాజు నాయక్,ఆడే శంకర్ నాయక్,కృష్ణ కుమార్ రాథోడ్, భూక్య రవి రాథోడ్,ధరావత్ వెంకటేష్,శంకర్, ప్రసాద్,భగవాన్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# సినిమా థియేటర్ లో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన -స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్

జనసముద్రం : జూన్ 18 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)జిల్లాలోని సంగీత సినిమా థియేటర్ లో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు, ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించడం జరిగిందని పెద్దపల్లి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్ తెలిపారు.మంగళవారం అగ్నిమాపక శాఖ సంచాలకుల ఆదేశాల మేరకు పెద్దపల్లి పట్టణంలోని సంగీత సినిమా థియేటర్ నందు తనిఖీ నిర్వహించి అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సినిమా థియేటర్ లో అగ్ని ప్రమాదాల నివారణ చర్యల గురించి వివరించడం జరిగిందని, థియేటర్ లో ఉన్న అగ్నిమాపక సాధనాలను పరీక్షించి వాటి పని చేయు విధానం సిబ్బందికి తెలియజేశామని, ఎలక్ట్రికల్ ఫైర్ పై అవగాహన కల్పించామని అన్నారు. సినిమా థియేటర్ లో పొగ త్రాగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆదేశించామని, ఒకవేళ అగ్ని ప్రమాదం సంభవించినచో సిబ్బంది ఎలా స్పందించాలో వివరించామని, ఇసుక బకెట్ లలో 6 నెలలకు ఒకసారి పొడి ఇసుకను మార్చాలని ఆదేశించామని, ఫైర్ హైడ్రేంట్స్ కు సరిపడు నీరు ఉండేలా చూసుకోవాలని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫైర్ మాన్ కె.శ్రీనివాస్, పి.నరేందర్, తదితరులు పాల్గొన్నారు.






## గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు

జనసముద్రం న్యూస్ హుజురాబాద్ జూన్ 18.హుజురాబాద్ మండలం లోని పెద్ద పాపయ్య పల్లె గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు నిర్వహించారు.గ్రామంలో ప్రతి ఇంటి నుంచి నెత్తిన బోనం ఎత్తుకొని డబ్బు చప్పులతో ఊరేగింపుగా ఎల్లమ్మ గుడి వద్దకు చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి చల్లగా దీవించమ్మ అంటూ మొక్కలు చెల్లించుకున్నారు. ఒగ్గు కళాకారులు ఎల్లమ్మ చరిత్ర చెబుతూ వల్ల డాన్సులతో అలరించారు.. గుడి వద్ద పెద్ద పట్నం వేసి, గ్రామంలో అందరూ చల్లగా ఉండాలని, సిరి సంపదలతో జీవించాలని వేడుకున్నారు.. కార్యక్రమంలో గౌడ సంఘం కమిటీ సభ్యులు పల్లె శ్రీధర్ గౌడ్, బుర్ర తిరుపతి, యువకులు పల్లె మహేష్, పల్లె రాకేష్, బండి ప్రశాంత్, మాటూరి అజయ్, బుర్ర అజయ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

### సి ఐ టీ యు నల్ల వెంకటయ్య డిమాండ్

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్:18 గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు దేవరకొండ ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ. దేవరకొండ మండలంలోని అనేక గ్రామపంచాయతీలో కార్మికులకు నెలల తరబడి పెండింగ్ వేతనాలు చెల్లించకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు అన్నారు వెంటనే అధికారులు కార్మికుల వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు, ఎరుకల నాగరాజు, కె అంజయ్య,పుష్పమ్మ,వై లక్ష్మి, బయ్యాన్న,మట్టయ్య, పాల్గొన్నారు.




## మా గోడు వినేది ఎవరు మా గోస తీర్చేది ఎవరు దళిత బంధు రెండో విడత బాధితులు

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూన్18:కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజక వర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ నియోజక వర్గంలో ప్రారంభించారు.సుమారుగా 17862 మందిని లబ్ధిదారులు గా గుర్తించి మొదటి విడతగా 5 లక్షల రూపాయలు విడుదల చేసింది రెండో విడత విడుదల చేసే సమయంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో రెండో విడత ఆగిపోయింది. ఎన్నికలు అయిపోయాక ఇస్తామని ఇరు పార్టీలు హామీ ఇచ్చారు.అసెంబ్లీ ఎన్నికలు అయిపోయాక కూడా ఇవ్వడం లేదని ఎన్నో సార్లు అధికారులను కలిసిన ఎవరు స్పందించక పోవడంతో దళితబంధు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో ఎన్నో ధర్నాలు రాస్తారోకోలు చేశామని చేసిన కూడా ఫలితం లేకపోయిందని పార్లమెంట్ ఎన్నికల సమయంలో అన్ని పార్టీ తరఫున అభ్యర్థులను కలిసిన చేస్తామని చెప్పడం తప్ప ఎవరూ చేయలేదని మంగళవారం రోజున జమ్మికుంట నుంచి హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వరకు పాదయాత్ర చేపట్టమని లబ్ధిదారులు అన్నారు ఈ కార్యక్రమంలో దళితబంధు సాధనసమితి సభ్యులు కోలుగూరి సురేష్ మంద రాజేష్ కోలుగూరి నరేష్ రామంచ రాకేష్ అకినపల్లి ఆకాష్ మంద వేణు ఇనుగాలా బిక్షపతి కోడెపాక రక్షిత్ దసరాపు నాగరాజు రామంచ శ్రీకాంత్ గాజుల కుమార్ సరిత జీడీ అరుణా తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ వైర్లు తగిలి రెండు గేదెలు మృతి

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ జూన్ 18:జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామానికి చెందిన పైడిపల్లి సంపత్ మరియు మరో రైతుకు చెందిన గేదెలు మేతకు వెళ్లి విద్యుత్ ఘాతంతో మృతి చెందాయి. ఆదివారం సాయంత్రం వీచిన ఈదురుగాల్లకు విద్యుత్ వైర్లు తెగిపడిపోయినాయి. ఆ విషయం తెలియక సోమవారం రోజున గేదలు మేతకు వెళ్ళగా గమనించకుండా రెండు గేదెలు కరెంటు తీగలు తగిలి మృతి చెందాయి. పశువుల కాపరి వాటిని గమనించకుండా మిగతా వాటిని తోలుకొని వెళ్లాడు. గేదల యజమానులు వెతకగా వారికి కనిపించక పోవడంతో ఈరోజు ఉదయం అటుగా వెళ్లిన వారికి దుర్వా



సన రావడంతో సమాచారం తెలుసుకున్న యజమానులు వెళ్లి చూడగా విద్యుత్ తీగలు తగిలి మృతి చెందినట్లు గుర్తించారు. విషయం పశు వైద్యులకు సమాచారం అందించారు. అలాగే ప్రభుత్వం వీరిని ఆదుకోవాలని వేడుకొన్నారు.



## మోడల్ గర్ల్స్ హాస్టల్ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని

### ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కడారి సునిల్..ఏఐటీయూసీ డిస్టిక్ జనరల్ సెక్రటరీ

జనసముద్రం : జూన్ 18 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ లో విధులు నిర్వహిస్తున్న. కేర్ టేకర్. ఏఎన్ఎం. హెడ్ కుకూ. అసిస్టెంట్ కుక్కు. వాచ్మెన్.. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మోడల్ గర్ల్స్ హాస్టల్ఎంప్లాయిస్ ని. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనే డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.. ధర్నాకు హాజరైన ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్. మాట్లాడుతూ. మోడల్ గర్ల్స్ హాస్టల్ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పని గంటలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈపీఎఫ్ ఈఎస్ఐ. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. చట్టబద్ధ హక్కులు కల్పించాలని కోరారు ప్రతి నెల వేతనాలు తప్పనిసరిగా అందించాలని కోరారు. కనీస వేతనాలు చట్టాలు వీరికి వర్తింపచేయాలని అన్నారు. వెంటనే పెండింగ్ వేతనాలు రిలీజ్ చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించే వరకు ఉద్యమిస్తామని అన్నారు.. అనంతరం అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు జే.అరుణ శ్రీ కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల ధనలక్ష్మి గీత. మహిత. దేవమ్మ రజిత. భారతి వసంత లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.




## హెూటల్, టిఫిన్ సెంటర్స్ ల లో నాణ్యత పై తనిఖీ

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూన్ 18:మంగళవారం రోజున హుజురాబాద్ పట్టణం లోని దాదాపు 25 టిఫిన్ సెంటర్స్, బేకరీ, హెూటల్, వైన్ షాపుల్లో తయారు చేస్తున్న పదార్థాలు, తిను బండరాలు, వాటి తయారీకి ఉపయోగించే ముడి సరుకుల్లో, వాడే నూనెలో నాణ్యత ను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ మాదారపు కిషన్ రావు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ వినయ్, జవాన్స్ పాలకుర్తి అనిల్, రౌంటాల సుధీర్, పాకాల రవీందర్ రెడ్డి, వలి పాషా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు